www.aksharadarbar.com

సోమవారం 17, జూన్ 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :115 | పేజీలు : 05 | వెల : 05

భారీగా ఐపీఎస్ ల బదిలీ

28 మందికి స్థాన చలనం

వరంగల్ సెంట్రల్ జోన్, జనగామకు కొత్త డీసీపీలు



పార్లమెంటు ఎన్నికల కోడ్ ముగిసిపోవడంతో ఊహించినట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం అధికారుల బదిలీలు చేపట్టింది. మొదట శనివారం రాష్ట్రంలో 20 మంది ఐఏఎస్ లను బదిలీ చేసిన ప్రభుత్వం తాజాగా సోమవారం 28 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ 28 మందిలో వివిధ జిల్లాల ఎస్పీలు, పోలీసు కమిషనరేట్ ల పరిధిలోని డీసీపీలు ఉన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో ఇద్దరు డీసీపీలకు స్థానం చలనం కలిగింది. వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ బారీ, జనగామ డీసీపీ సీతారాం బదిలీ అయ్యారు. వీరి స్థానంలో వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమా, జనగామ డీసీపీగా రాజమహేంద్ర నాయక్ నియమితులయ్యారు. షేక్ సలీమా ఇన్నాళ్లు రైల్వే శాఖలో సికింద్రాబాద్ లో ఎస్పీగా పని చేశారు. త్వరలోనే వివిధ శాఖల్లో మరిన్ని బదిలీలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

గుప్త నిధులా.. మావోయిస్టు డంపా..

బుగులోని గుట్టల్లో తవ్వకాలు

ఘటనా స్థలంలో పూజలు చేసిన ఆనవాళ్లు

మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ఆనవాళ్లు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. గ్రామ సమీపంలోని బుగులోని గుట్టల్లో శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉంది. ప్రతి యేడు కార్తీక మాసంలో ఇక్కడ జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ గుట్టల కు ఆనుకొని పాండవుల గుట్టలు ఉన్నాయి. సుమారు 2000 ఎకరాలకు పైగా అటవీ ప్రాంతం ఉంది. ఇక్కడ పాండవులు నివసించిన ఆనవాళ్లు, శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉండడంతో ఈ ప్రాంతంలో భారీగా గుప్త నిధులు ఉన్నాయనే నానుడి గతం నుండే ఉంది. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఈ అటవీ ప్రాంతంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపారని తెలుస్తోంది. నిధుల కోసం ప్రత్యేక పూజలు చేసిన ఆనవాళ్లు కూడా కనిపిస్తున్నాయి. గతంలోనూ బుగులోని కొండపై ఆంజనేయస్వామి విగ్రహం వద్ద గుప్త నిధుల కోసం దుండగులు తవ్వకాలు జరిపారు. పాండవుల గుట్టపైన ఉన్న లక్క ఇళ్ల ప్రాంతంలోనూ నిధుల కోసం పదుల కొద్ది తవ్వకాలు జరిపారు. మళ్లీ ఇప్పుడు ఈ తవ్వకాలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. – అక్షర దర్బార్, రేగొండ

04

బంగాల్ లో రైలు ప్రమాదం

- ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొన్న గూడ్స్ రైలు
- 9 మంది మృతి, 41 మందికి పైగా గాయాలు
- ఎక్స్ గ్రేషియా ప్రకటించిన కేంద్రం

03

రాయబరేలీ నుంచే రాహుల్

- వయనాడును వదులుకునేందుకు నిర్ణయం
- ప్రియాంక గాంధీని పోటీలో పెట్టాలని ప్రతిపాదన

02

మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం పునరంకితం

ప్రార్థన కార్యక్రమాల్లో మంత్రి సురేఖ

03

చెరువుల్లో అక్రమ మట్టి తవ్వకాలు

ప్రాణాలను హరిస్తున్న గుంతలు

పట్టించుకోని ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు

మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఈదుల చెరువు లో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు అక్రమార్కులు జేసీబీలతో రాత్రి పగలు అనే తేడా లేకుండా తవ్వకాలు జరిపి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. అక్రమార్జనే ధ్యేయంగా ఇష్టారాజ్యంగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. గ్రామానికి సమీపంలో ఉండే ఈ చెరువులో భారీ గుంతలు తీయడం వల్ల వర్షాకాలంలో ఈ గుంతలను గమనించని పశువుల కాపరులు, మత్స్యకారులు, చెరువుల్లో బట్టలు పిండే దోబి కార్మికులు, చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు సైతం తాడిచెర్లలో కో కొల్లలుగా జరిగిన ఉదంతాలు ఉన్నాయి. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

– అక్షర దర్బార్, మల్హర్

04

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

త్యాగాలకు ప్రతీక బక్రీద్

వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఈటల

అక్షర దర్బార్, మేడ్చల్/కాప్రా/జవహర్ నగర్ : త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగా నిలుస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మాజీ ఎంపీటీసీ రషీదా బేగం ఇంట్లో నిర్వహించిన బక్రీద్ వేడుకలకు ఎంపీ హాజరయ్యారు. దేశ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని మాజీ ఎంపీటీసీ రషీదా బేగం అన్నారు. కాగా, మాజీ ఎంపీటీసీ రషీదా బేగం బీజేపీలో చేరగా, ఆమెను ఎంపీ ఈటల పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోల్లబోయిన చంద్రశేఖర్ యాదవ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు జంగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న మొలుగూరి

అక్షర దర్బార్, పరకాల : త్యాగానికి ప్రతీక బక్రీద్ అని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. సోమవారం ఆయన బక్రీద్ వేడుకల్లో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనవెంట పరకాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పావుశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు ఇర్ర చిన్ని, కొలుగూరి రాజేశ్వర్ రావు, చందుపట్ల రఘు, చిన్నల గోనాథ్, ఒంటెరు శ్రవణ్, ఎండీ రంజాన్ అలీ, ఎండీ సాధిక్, పబ్బా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సురేష్ రెడ్డికి నియామక పత్రాన్ని అందిస్తున్న కేసీఆర్

బీఆర్ఎస్ పార్లమెంటరీ

పార్టీ నేతగా సురేష్ రెడ్డి

అక్షర దర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా, రాజ్య సభలో పార్టీ ఫ్లోర్ లీడర్ గా రాజ్యసభ సభ్యుడు, పార్టీ సీనియర్ నేత కేఆర్ సురేశ్ రెడ్డిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నియమించారు. ప్రస్తుతం కొన సాగుతున్న కె.కేశవరావు స్థానంలో కేఆర్ సురేశ్ రెడ్డిని నియమిస్తున్నట్టు ఈ మేరకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ కు, లోక్ సభ సెక్రటరీ జనరల్ కు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ వేర్వేరుగా లేఖలు రాశారు. ఈ నేపథ్యంలో సోమవారం రాజ్యసభ సభ్యుడు డి. దామోదర్ రావుతో పాటు కేఆర్ సురేష్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కలిశారు.

రాయ్ బరేలి నుంచే రాహుల్..

- వయనాడును వదులుకునేందుకు నిర్ణయం
- ప్రియాంక గాంధీని పోటీలో పెట్టాలని ప్రతిపాదన



అక్షర దర్బార్, ఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వయనాడు సీటును వదులుకుని రాయబరేలి స్థానం నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ రెండు లోక్ సభ స్థానాల నుంచి బరిలో నిలిచి విజయం సాధించిన విషయం తెలిసిందే. వీటిలో వయనాడు, రాయబరేలి స్థానాల్లో రాహుల్ గాంధీ ఏ స్థానం వదులుకుంటారని, ఏ స్థానం నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తారని కొద్ది రోజుల నుంచి రాజకీయంగా ఆసక్తికర చర్చ జరిగింది. వివరకు సోమవారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశంలో రాహుల్ గాంధీ రాయబరేలి స్థానం నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించింది. వాయనాడు సీటును రాహుల్ గాంధీ వదులుకుంటారని, కాంగ్రెస్ పార్టీ నేత అగ్ర నేతల్లో ఒకరైన ప్రియాంక గాంధీ వయనాడు స్థానానికి జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్ణయించింది.

నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలి

మృతురాలి కుటుంబానికి కౌన్సిలర్ బియ్యం, సరుకులు పంపిణీ

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన మంగళపల్లి శైలజ (36) అనారోగ్యంతో మృతిచెందింది. కాగా, మృతురాలి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పరకాల తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి సోమవారం 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన మహేష్ భార్య మృతి చెందడంతో కుటుంబం ఛిన్నాభిన్నమైం దని, వారికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ముష్క దేవేందర్, వద్ద మొగిలి, పుట్ట రవీందర్, మోత్కూరి మహేందర్, పుట్ట నరేష్, చందుపట్ల వెంకటరెడ్డి, చెల్పూరి రాజు, కందికొండ రాజు, పల్లెబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ లేబర్ ఫౌండేషన్

శిక్షణకు రమేశ్ ఎంపిక

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఒడిషా రాష్ట్రంలోని పూరిలో గాంధీ లేబర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న వారం రోజుల శిక్షణ కార్యక్రమానికి భూపాలపల్లి ఏరియా నుంచి సీనియర్ అసిస్టెంట్ (కేటీకే5) బోగ రమేష్ ను సింగరేణి యాజమాన్యం ఎంపిక చేసింది. శిక్షణ కార్యక్రమం 'టైం మేనేజ్ మెంట్, మనీ మేనేజ్ మెంట్ అదేవిధంగా ప్రొడక్షన్ మేనేజ్ మెంట్ రోల్ ఇన్ ది గ్రోత్ అఫ్ ఎంటర్ ప్రైస్' వారం రోజుల పాటు జరగనుంది. ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యానికి రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

కరెంట్ షాక్ తో

యువకుడు మృతి

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలోని రుద్రారం గ్రామ పరిధిలోని చిగురుపల్లిలో విషాదం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దుద్దిళ్ల నిశాంత్ (24) తన ఇంట్లో విద్యుత్ మోటారు వైర్లు సరిచేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు నిశాంత్ కు ఆరు నెలల క్రితమే వివాహం జరిగినట్లు తెలిపారు. నిశాంత్ మృతి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

దుద్దిళ్ల నిశాంత్ (ఫైల్)

చిన్నారిని ఆశీర్వదిస్తున్న నాగూర్ల వెంకటేశ్వర్లు

చిన్నారిని

ఆశీర్వదించిన నాగూర్ల

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణం బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి మనవరాలు శాన్విశ్రీ మొదటి పుట్టినరోజు వేడుకలకు రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయనతోపాటు పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు సాయి తిరుపతి రెడ్డి, గొర్రె రాజు, పట్టణ ఉపాధ్యక్షుడు దుంపేటి నాగరాజు, ఏకు సుభాష్, ఇంగిలి వీరేష్, బొదరగాని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి 20 లక్షల

ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

బీజేపీ నాయకుడు చల్ల నారాయణరెడ్డి

అక్షర దర్బార్, మహాదేవపూర్: ఆదివారం కాళేశ్వరం గ్రావిటీ కెనాల్ వద్ద బైకు లారీ ఢీకొని మండలంలోని బీరసాగర్ గ్రామానికి చెందిన జైన మదనయ్య మృతిచెందాడు. కాగా, సోమవారం మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రి వద్ద బాధిత కుటుంబ సభ్యులను బీజేపీ నాయకుడు చల్లా నారాయణరెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇసుక లారీల వల్ల ఎన్ని ప్రమాదాలు జరుగుతున్న మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు పట్టించుకోవడంలేదని ఎన్నికల ముందు ఇసుక లారీలను నియంత్రిస్తానని చెప్పి ఎన్నికల్లో గెలిచిన తర్వాత పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకుడు చల్ల నారాయణరెడ్డి

వరంగల్,భూపాలపల్లి ఈద్గాల్లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

బక్రీద్ వేడుకల్లో మంత్రి సురేఖ

ఈద్గాల్లో ముస్లింల ప్రార్థనలు

అక్షర దర్బార్, వరంగల్ : మైనార్టీల సంక్షేమం, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని సోమవారం వరంగల్ నగరంలోని ఎల్బీనగర్, మట్టెవాడ, మిల్స్ కాలనీ ఈద్గాల్లో నిర్వహించిన ప్రార్థనల్లో మంత్రి సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖను ముస్లిం మత పెద్దలు సత్కరించి గౌరవించారు. మంత్రి సురేఖ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని చెప్పారు. ముస్లింల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో వరంగల్ ఎంపీ కడియం కావ్య పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్ : ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక బాంబులగడ్డ(సీఆర్ నగర్) ఈద్గాతో పాటు చెల్పూర్ ఈద్గాల్లో నిర్వహించిన బక్రీద్ వేడుకలల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మనకు ఉన్న దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని సూచించారు.

మంత్రిని కలిసిన కలెక్టర్లు

- జిల్లాల ప్రగతిపై చర్చ

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్, హనుమకొండ జిల్లాలకు నూతన కలెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన సత్య శారదా దేవి, ప్రావీణ్య సోమవారం హనుమకొండలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రగతికి చేపట్టాల్సిన చర్యలు, అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళికపై చర్చ జరిగింది. కాగా, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లుగా నియమితులైన సత్య శారద దేవి, ప్రావీణ్య ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రెండు రోజుల నుంచి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరును తెలుసుకున్నారు.

మంత్రి సురేఖతో మాట్లాడుతున్న కలెక్టర్లు

మంత్రి సీతక్క వాహన పూజ

అక్షర దర్బార్, ములుగు: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సోమవారం ములుగులోని గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం ఇక్కడ తన కాన్వాయ్ లోని కొత్త వాహనానికి పూజలు చేశారు. కొద్ది రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం మంత్రులకు ల్యాండ్ క్రూయిజర్ వాహనాలను కేటాయించిన విషయం తెలిసిందే. ఈ పూజ కార్యక్రమంలో మంత్రి సీతక్క కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాహన పూజలో పాల్గొన్న మంత్రి సీతక్క

ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం

- యువతి మృతి

- యువకుడి పరిస్థితి విషమం

అక్షర దర్బార్, బయ్యారం: మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోటగడ్డలో ఓ ప్రేమ జంట ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. ప్రేమికురాలు ప్రవళిక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ప్రేమికుడు రవీందర్ కత్తితో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు రవిందర్ ను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు విచారణ చేపట్టారు. ప్రవళిక మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మహబూబాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గ్రామాల్లో వాంటెడ్ మావోయిస్టు ఫ్లెక్సీలు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : వాంటెడ్ మావోయిస్టుల ఫ్లెక్సీలను మహాదేవపూర్ పోలీసులు గ్రామాల్లో నెలకొల్పారు మండలంలోని సూరారం అంబటిపల్లి పరిధిలో వాంటెడ్ మావోయిస్టుల ఫోటోలు పేరుతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సమాచారం మాకు బహుమతి మీకు అంటూ ఫ్లెక్సీల పై ముద్రించి మరి ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సమాచారం అందించిన వారికి బహుమతి తో పాటు వారి పేర్లు గుప్తంగా ఉంచుతామని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ ఫ్లెక్సీలు గ్రామాల్లో ఏర్పాటు చేయటం అనుమానితులు గ్రామాల్లో సంచరిస్తే వెంటనే సమాచారం అందించేలా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం గమనార్హం.

పశ్చిమ బెంగాల్ లో ఘోర రైలు ప్రమాదం

- ఎక్స్ ప్రెస్ ను ఢీకొన్న గూడ్స్ రైలు

- 9 మంది మృతి, 41 మందికి పైగా గాయాలు

- ఎక్స్ గ్రేషియా ప్రకటించిన కేంద్రం

అక్షర దర్బార్, బెంగాల్: పశ్చిమ బెంగాల్ లో మరో రైలు ప్రమాదం జరిగింది. సోమవారం కాంచన్ జంగా ఎక్స్ ప్రెస్ ను ఓ గూడ్స్ రైలు ఢీకొనడం వల్ల 9 మంది మరణించగా, 41 మందికి పైగా గాయపడ్డారు. రెడ్ సిగ్నల్ వేసినా గూడ్స్ రైలు పట్టించుకోకుండా వెళ్లడం వల్లే ఈ ఘటన జరిగిందని రైల్వే బోర్డ్ సీఈవో జయ వర్మ సిన్హా ప్రకటించారు. ప్రమాదం ఉదయం 8:55 గంటలకు జరిగింది. కాంచన్ జంగా ఎక్స్ ప్రెస్ ను వెనుక నుంచి గూడ్స్ రైలు వచ్చి ఢీ కొట్టింది.

రెడ్ సిగ్నల్ వేసినా గూడ్స్ ట్రైన్ లోకో పైలట్ పట్టించుకోకుండా ముందుకు వెళ్లిన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనలో గూడ్స్ రైలు లోకోపైలట్, అసిస్టెంట్ లోకోపైలట్, కాంచన్‌జంఘా గార్డు మృతి చెం దారు. అసోం– సీల్దా మార్గంలోని అన్ని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశామని జయవర్మ సిన్హా వెల్లడించారు.

- ఎక్స్ గ్రేషియా ప్రకటించిన కేంద్రం

ఈ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ప్రధాని నరేంద్ర మోడీ రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ2.50 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేలు ఆర్థిక సాయం ఇస్తున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

- రాజీనామా చేయాలి'

రైల్వే శాఖ సరైన నిర్వహణ లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని కాంగ్రెస్ నాయకుడు ప్రమోద్ తివారీ అన్నారు. 'రైలు ప్రమాదాలు సరైన నిర్వహణ లేకపోవడం వల్లే జరగుతున్నాయి. ట్రాక్ లపై భారం పెరుగుతోంది. కానీ భద్రత చర్యలు సరిగా చేపట్టం లేదు. ఇప్పటికే ఒడిశా రైలు ప్రమాదం నుంచి దేశం కోలుకోలేదు. ఈ లోపే మరో రైలు ప్రమాదం జరిగింది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ఘటన జరిగింది. రైల్వే మంత్రి రాజీనామా చేయాలని అని ప్రమోద్ తివారీ అన్నారు.

- అంతా క్షణాల్లో...

రైలు ప్రమాదం సమయంలో ఏం జరిగిందో తెలియలేదని ప్రయాణికులు చెబుతున్నారు. 'నేను బీ1 కోచ్ లో ఉన్నా. సడెన్ గా ట్రైన్ ప్రమాదానికి గురైంది. నాకు తలపై గాయమైంది. కిందకు దిగి చూసినప్పుడు గూడ్స్ ట్రైన్ వెనుక ఢీకొట్టి ఉంది' అని ఓ ప్రయాణికుడు చెప్పారు. మరోవైపు కాంచన్ జంఘా ఎక్స్ ప్రెస్ లో ఉన్న ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు 10 బస్సులు ఏర్పాటు చేసినట్లు బంగాల్ ఆర్టీసీ ఛైర్మన్ తెలిపారు. ఈ బస్సులు ఘటన స్థలానికి వెళ్తున్నట్లు పేర్కొన్నారు. సిలిగుడి – కోల్ కతా వెళ్లడానికి మధ్యాహ్నం నుంచి అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

- పెరుగుతున్న ప్రమాదాలు

ఈ మధ్య కాలంలో దేశంలో రైలు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఒకే పట్టాలపై రెండు రైళ్లు రావడం, సిగ్నల్స్ లో సమస్య తలెత్తడం, సిగ్నల్ జంప్ తదితర కారణాల వల్ల రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండటం ప్రయాణీకులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

గుప్త నిధులా..? మావోయిస్టు డంపా..?

- బుగులోని గుట్టల్లో తవ్వకాలు
- ఘటనా స్థలంలో పూజలు చేసిన ఆనవాళ్లు

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ఆనవాళ్లు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. గ్రామ సమీపంలోని బుగులోని గుట్టల్లో శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉంది. ప్రతి యేడు కార్తీక మాసంలో ఇక్కడ జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ గుట్టలకు ఆనుకొని పాండవుల గుట్టలు ఉన్నాయి. సుమారు 2000 ఎకరాలకు పైగా అటవీ ప్రాంతం ఉంది. ఇక్కడ పాండవులు నివసించిన ఆనవాళ్లు, శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉండడంతో ఈ ప్రాంతంలో భారీగా గుప్త నిధులు ఉన్నాయనే నానుడి గతం నుండే ఉంది. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఈ అటవీ ప్రాంతంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపారని తెలుస్తుంది. నిధుల కోసం ప్రత్యేక పూజలు చేసిన ఆనవాళ్లు కూడా కనిపిస్తున్నాయి. గతంలోనూ బుగులోని కొండపై ఆంజనేయస్వామి విగ్రహం వద్ద గుప్త నిధుల కోసం దుండగులు తవ్వకాలు జరిపారు. పాండవుల గుట్టపైన ఉన్న లక్క ఇళ్ల ప్రాంతంలోనూ నిధుల కోసం పదుల కొద్ది తవ్వకాలు జరిపారు. మళ్లీ ఇప్పుడు ఈ తవ్వకాలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి.

మావోయిస్టు డంప్ దొరికిందని ప్రచారం.

గతంలో ఈ గుట్టలపై భారీగా మావోయిస్టులు ఉండే వారని, వారు ఈ గుట్టలను స్థావరంగా ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు చేపట్టే వారని స్థానికులు చెబుతున్నారు. మావోయిస్టులు గతంలో ఈ గుట్టలపై భారీ డంపులను అక్కడక్కడ పాతి పెట్టారని సమీప గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పుడు ఈ తవ్వకాన్ని చూస్తుంటే చుట్టూ రాళ్లతో పేర్చినట్టు భారీ గుంత ఉందని ఇది పక్కా మావోయిస్టు డంపేనని కొందరు గుసగుసలాడుతున్నారు.

చెరువుల్లో అక్రమ మట్టి తవ్వకాలు

ప్రాణాలను హరిస్తున్న గుంతలు కయ్యలు

పట్టించుకోని ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచర్ల ఈదుల చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు అక్రమార్కులు జేసీబీలతో రాత్రి పగలు అనే తేడా లేకుండా తవ్వకాలు జరిపి అక్రమ మట్టి రావాణ సాగిస్తూ లక్షలు గడిస్తున్నారు. గ్రామానికి సమీపంలో ఉన్న ఈ చెరువుల్లో ఇష్టారాజ్యంగా 6 నుండి పది ఫీట్ల మేరకు భారీ గుంతలు తవ్వుతూ మట్టి రవాణా దందాను సాగిస్తున్నారు. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామానికి సమీపంలో ఉండే చెరువులో భారీ గుంతలు తీయడం వల్ల వర్షాకాలంలో పశువుల కాపరులు, మత్స్యకారులు, చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు జరిగిన ఉదంతాలు ఉన్నాయి. గత నాలుగు నెలల క్రితం తాడిచర్లలోని పెంజెరువులో ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటనలు చోటు చేసుకున్నాయి. చెరువుల్లో అక్రమ గుంతలు తీసే జేసీబీ యజమానులపై సమాచారం ఇచ్చినా అధికారులు చర్యలకు వెనకాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ తవ్వకాల పై సోమవారం తహసీల్దార్ రవి కుమార్ ను ఫోన్లో వివరణ అడుగగా తమకు తెలియదని ఇరిగేషన్ అధికారులు అనుమతి ఇవ్వొచ్చు అని సమాధానం చెప్పారు. దీనిపై ఇరిగేషన్ ఏఈని వివరణ కోరగా మట్టి తవ్వకాలపై ఇప్పటికే హెచ్చరించినట్లు తెలిపారు. అధికారుల హెచ్చరికలు సైతం లెక్క చేయకుండా మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న అక్రమార్కులపై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జేసీబీతో అక్రమంగా మట్టి తవ్వుతున్న అక్రమార్కులు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గణపురం మండలం చెల్పూర్ కేటీపీపి సమీపంలోని ప్రధాన రహదారిపై సోమవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న ఘటనలో కేటీపీపీలో ఆర్టిజన్ గా విధులు నిర్వహిస్తున్న కొండెంగ శ్రీను తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని స్థానికులు అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. శ్రీను పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

సీఎండీకి అవార్డును అందజేస్తున్న అధికారులు

సింగరేణి ఐటీ విభాగానికి జాతీయ అవార్డు

- అందజేసిన ఎక్స్ ప్రెస్ కంప్యూటర్
- సింగరేణి సీఎండీ ఎన్.బలరాం అభినందనలు

అక్షర దర్బార్ జయశంకర్, భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి సంస్థ ఉద్యోగుల సమాచారానికి, సేవలకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని విస్తృతంగా వాడుతున్నందుకు గుర్తింపుగా కంప్యూటర్ ఎక్స్ ప్రెస్ అనే సంస్థ జాతీయస్థాయిలో అత్యుత్తమ ఐటీ సేవల కంపెనీగా సింగరేణికి అవార్డును అందజేశారు. ఆదివారం రాత్రి జైపూర్ లో జరిగిన జాతీయస్థాయి సమావేశంలో ఈ అవార్డును సింగరేణి సంస్థకు ప్రదానం చేశారు. సోమవారం ఉదయం సింగరేణి భవన్ లో జీఎం(కో ఆర్డినేషన్) జి.దేవేందర్ నేతృత్వంలో ప్రాజెక్టు మేనేజర్ ఐటీ హర ప్రసాద్, ఐటీ డిప్యూటీ జనరల్ మేనేజర్లు హరి శంకర్, హరి ప్రసాద్, మేనేజర్ ఐటీ రామలక్ష్మయ్య పురస్కారాన్ని సీఎండీ ఎన్.బలరామ్ కు అందజేశారు. సింగరేణి సంస్థ కు ఎంటర్ ప్రైజెస్ అప్లికేషన్ కేటగిరీలో ఈ అవార్డు లభించింది.

కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి

తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య

మాట్లాడుతున్న కామెర గట్టయ్య

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకొని బొగ్గు బ్లాక్ ల వేలం పాటను విరమించుకోవాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి పట్టణంలోని బాతాల రాజన్న భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గట్టయ్య మాట్లాడుతూ ఆరు బొగ్గు బ్లాక్ లను వేలం వేయాలన్న కేంద్ర ప్రభుత్వం తప్పుడు నిర్ణయాన్ని మానుకోవాలని కోరారు. బొగ్గు బ్లాకుల ప్రైవేటుకరణను అడ్డుకోవాలని, గనులను వేలం వేయడం ఆపకపోతే కార్మిక సంఘాలు ఏకమై సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమార స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి రాజన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవి సత్యం, నాయకులు జైపాల్ సింగ్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, గుడిసెల శ్రీహరి, వెంగళ కనకయ్య ,నామాల శ్రీనివాస్ ,ఏరువెంటి శ్రీధర్ , మాదరబోయిన వెంకటేష్ , ఫయాజ్ బేగ్, బాబు, చంద్రశేఖర్, పోచం భీరన్న తదితరులు పాల్గొన్నారు

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

అక్షర దర్బార్, మహాదేవపూర్ : కాళేశ్వర దేవస్థానం దర్శనానికి వచ్చిన వరంగల్ కు చెందిన గరికపాటి అఖిల్(19) ఆదివారం గోదావరి నదిలో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నదిలో గల్లంతైన విషయం విధితమే. కాళేశ్వరం ఎస్సై భవాని సేన ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జాలర్లతో నదిలో ఎంత వెతికినా అఖిల్ జాడ తెలియ రాలేదు . కాగా సోమవారం ఉదయం అఖిల్ మృతదేహం గోదావరి నదిలో లభ్యమైంది.

కోటగుళ్లలో భూపాలపల్లి డీఎస్పీ దంపతుల పూజలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో నిర్జల ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం భూపాలపల్లి డీఎస్పీ ఏ.సంపత్ రావు-విజయ దంపతులు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. మొదట గణపతి పూజ నందీశ్వర స్వామి వారి పూజ అనంతరం గణపేశ్వరుడికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు గంగాధర్ డీఎస్పీ దంపతులకు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు.

పూజలు చేస్తున్న డీఎస్పీ

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలోని మల్లారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2009-10 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సోమవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాటి బాల్య స్మృతులను గుర్తు చేసుకుని ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకుని రోజంతా ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లింగన్నపేట చైతన్య (సన్ని), పర్శవేని సాగర్, చిద్దం కోటేష్,లింగన్నపేట శ్రీను, రాజేష్, హసీనా, శైలజ తదితరులు పాల్గొన్నారు.